నీ గొప్ప నీదే

నా గొప్ప నాదే

కొండన్నా

ఈ నిజం తెలుసుకో అన్నా!








# నడిచే చెట్లు

చాలాకాలం క్రితం ఒక ఊరిలో నడిచే చెట్టు ఒకటి ఉండేదట.

అది చాలా మంచిది. పిల్లలంటే దానికి ఎంతో ప్రేమ. మిగిలిన చెట్లన్నీ ఒకచోట నిల్చొని పండ్లిస్తుంటే, అది మాత్రం ఇంటింటికీ తిరిగి పండ్లిచ్చేది.

మిగిలిన చెట్లన్నీ ఏ జాతి చెట్టు ఆ జాతి పండ్లని మాత్రమే ఇచ్చేవి, కానీ ఈ చెట్టు మాత్రం ఏ పండ్లడిగితే ఆ పండ్లిచ్చేది.

పిల్లలు మామిడి పండ్లు కావాలంటే దానికి మామిడి పళ్లు కాసేవి. జామకాయలిమ్మంటే అది జామకాయలిచ్చేది. నేరేడుపళ్లు, రేగుపళ్లు, దానిమ్మలు, సపోటాలు, పనసపళ్లు - ఒకటేమిటి, ఏవడిగితే అవి కాసేవి, ఆ చెట్టుకు.

పిల్లల తల్లితండ్రులు కూడా, తమకేవైనా పండ్ల చెట్ల విత్తనాలు కావాలంటే, పిల్లలకు చెప్పి, నడిచేచెట్టుచేత ఆ పండ్లు తెప్పించుకుని, విత్తనాలు తీసి, వాటిని నాటుకునేవాళ్లు.

వీటన్నింటికీ ప్రతిఫలం ఏమీ ఆశించేది కాదు, నడిచేచెట్టు. ఆ ఒక్క చెట్టు కారణంగా చుట్టుపక్కల అనేక గ్రామాల్లో పండ్ల చెట్లు పుష్కలంగా పెరిగాయి.

కాలం గడిచేకొద్దీ పిల్లలూ పెద్దయ్యారు. చెట్టూ పెద్దదైపోయింది. అయినా అది నడుచుకుంటూ ఊరంతా తిరిగేది. కొత్త పిల్లలు ఏ పండ్లడిగితే వాటినల్లా అది ఇస్తూండేది.

చివరికది చాలా ముసలిదైపోయాక, ఒక రోజున చచ్చిపోయింది.

అది చచ్చిపోయిన తర్వాత, ఊళ్లోవాళ్లంతా అనుకున్నారు - "అరే, తప్పైపోయిందే, మనం నడిచేచెట్టు దగ్గర అన్ని రకాల పళ్లూ అడిగి తీసుకున్నాం గానీ, దాని సొంత పండ్లు ఇమ్మని మాత్రం ఎన్నడూ అడగలేదే!? దాని విత్తనాలే నిలచి ఉంటే, ఈ రోజున ఎక్కడ చూసినా నడిచే చెట్లు పెరిగి ఉండేవికదా!" అని.





ఓ చిన్న రాయంత!

ఉడత జవాబు:

బండరాళ్లను మోయు కొండన్నా!

బడాయిమాటలు వద్దన్నా!

ఉడతనే బుడతనే

కాదనను నేను

నీ ఎత్తు నీ లావు ఒప్పుకుంటాను

బుడతనైనా నేను పరుగెత్తుతాను!

చెట్లకొమ్మలపైన గంతులేస్తాను!

నాలాగ అటూ ఇటూ నడవగలవా నువ్వు?

కాయలను కమ్మగా కొరికి తినగలవా ?

నాకన్నా నువ్వెంతో పెద్దవాడివె కాని

నీకన్నా నేనెంత చిన్నదాన్నో చూడు!

ఉడతా ఉడతా చిన్నారి బుడతా!

వింటావా నా గొప్ప వివరించి చెబుతా!

అబ్బబ్బ నా ఎత్తు ఆకాశమంత!

అహ్హాహ్హా నా గొప్ప చెప్పలేనంత!

నాముందు నువ్వెంత?

కంటిలో నలుసంత!

నాపైన పెరిగేటి చెట్టుపుట్టలు చూడు!

నాపైన పడిఉన్న బండరాళ్లను చూడు!

నిన్ను మోసేది నేనే ఓ ఉడతా!

నువ్వు తిరిగేది నాపైనే ఓ బుడతా

అబ్బబ్బ నా ఘనత ఓపలేనంత!

అహ్హాహ్హా నా బరువు మోయలేనంత!

నాముందు నువ్వెంత?







మాకు బాగా తెలిసి, అలా నడిచిన ఒక చెట్టు- గొర్రెపాటి నరేంద్రనాథ్. చిత్తూరు జిల్లా వెంకట్రామాపురంలో నడిచీ, నడిచీ, గతమాసంలో చనిపోయిందా చెట్టు. అందరికీ ప్రేమను, మానవత్వాన్నీ, సామాజిక స్పృహను పంచి ఇచ్చిన నరేన్ కు జోహార్లు.

మన సమాజంలో మంచి మనుషులు ఇంకా చాలామందే ఉన్నారు. మనం అలాంటి వాళ్ల నుండి ఫలాలను పొంది లాభపడుతూనే ఉన్నాం! అయితే కేవలం వాళ్ళను ఉపయోగించుకొని ఊరుకోకుండా, వాళ్లను అలా నడిపించే సహృదయతా బీజాల్ని కొంచెం సేకరించుకుని, వేరే చోట్ల కూడా నాటి, సంరక్షించి, పెంచుకోవటం మనందరి బాధ్యత.

మనలోని మంచితనం మరింత వృద్ధి చెందాలని ఆశిస్తూ,

కొత్తపల్లి బృందం.

# తెలివి-లేమి

*రచన: యు. రేణుక, ఎనిమిదవ తరగతి, ప్రకృతి బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

విజయేంద్రవర్మ అనే రాజుకు ఇద్దరు కుమారులు ఉండేవారు. పెద్దవాడి పేరు జయుడు, చిన్నవాడి పేరు విజయుడు.



విజయేంద్రవర్మకు వయసు మీదపడినకొద్దీ 'తన తరువాత రాజ్యాన్ని ఎవరి చేతుల్లో పెట్టాలా' అని దిగులు పట్టుకున్నది. ఇద్దరూ సమర్థులే, మరి! చివరికి ఆయన ఒకనాడు ఇద్దరు కొడుకులనూ పిలిచి, దేశాటనకు వెళ్లి కొత్త కొత్త విషయాలను నేర్చుకు రమ్మన్నాడు.

సరేనన్న రాజ కుమారులు ఇద్దరూ రెండు దిక్కులకు బయలుదేరి వెళ్లారు.





# ఉడతా-ఉడతా

*కొండకు, ఉడతకు మధ్య జరిగే ఈ సంవాదం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రచురించిన ఐదవతరగతి తెలుగు వాచకంలోనిది.*

*గానం: యస్. రియాజ్, ఐదవ తరగతి, ప్రకృతి బడి, చెన్నేకొత్తపల్లి,అనంతపురం జిల్లా.*




కొండ బడాయి:

బంతిపూలు ఏమన్నాయి?

చామంతిపూలు ఏమన్నాయి?

బంతులాట ఆడన్నాయి!

పూబంతులాట ఆడన్నాయి!





తూర్పు వైపుకు వెళ్ళిన జయుడు ఆ రాత్రికి ఒక గ్రామంలో బసచేశాడు. విశ్రాంతి తీసుకుంటూ, "నేనే రాజునవుతాను. దానికోసం ఏమైనా మంత్రశక్తిని సంపాదిస్తాను. ఆ విద్యతో తండ్రిగారిని మెప్పిస్తాను." అనుకున్నాడు. తెల్లవారిన తరువాత విచారించగా, అక్కడికి దగ్గర్లోనే మహిమాన్వితుడైన ఋషి ఒకాయన నివసిస్తుంటాడని తెలిసింది. జయుడు వెళ్ళి ఋషికి మర్యాదగా నమస్కరించి, తనెవరో ఋషికి వివరించాడు. 'చనిపోయిన జీవులకు ప్రాణం పోసే విద్యను నేర్పమ'ని ఆయన్ను ప్రార్థించాడు.



అందుకు ఆ ఋషి , "అలాంటి విద్యలు అందరికీ పనికిరావు. వేరే విద్యలు ఏమైనా నేర్చుకుందువులే" అన్నాడు.

కానీ జయుడు తనకు ఆ విద్యే కావాలని బ్రతిమాలాడు. ప్రేమాన్వితుడైన ఋషి కాదనలేక, జయుడికి ఆ విద్యను నేర్పనారంభించాడు.

ఇక పడమర దిక్కుకు వెళ్ళిన విజయుడు కూడా ఒక అడవిని చేరుకున్నాడు. ఆ అడవిలో చిన్న చిన్న గ్రామాలు చాలా ఉన్నాయి.

అక్కడి గ్రామస్థులందరూ, ప్రపంచం మునిగిపోతున్నట్లు బాధపడుతూ కనబడ్డారు.

"సంగతేమిట"ని అడిగిన విజయుడితో ఒక అవ్వ అన్నది: "బాబూ! ఈ అడవిలో అనేక రకాల క్రూరమృగాలు, పెద్ద సంఖ్యలో ఉన్నాయి. అవి ఎప్పుడు పడితే అప్పుడు మా గ్రామాలమీద పడి, పశువులనూ, మనుషులనూ కూడా తినేస్తున్నాయి. ఈ సంగతిని అనేకసార్లు రాజుగారితో మనవి చేసుకున్నాం. కానీ రాజుగారు మా కష్టాన్ని అస్సలు పట్టించుకోలేదు" అని చెప్పింది.



అవ్వ మాటలు విన్న విజయుడికి అది రాజగౌరవానికే మచ్చ అనిపించింది. 'ప్రజలకు రక్షణ కల్పించటం రాజు బాధ్యత. అది నెరవేర్చకపోతే తాను రాజయ్యీ ఏమి లాభం?' అనుకొని, విజయుడు అక్కడే నిలచిపోయాడు. గ్రామవాసుల కష్టాలను తీర్చటంకోసం గ్రామ రక్షక దళాలను తయారు చేశాడు. యువకులకు యుద్ధవిద్యల్లో శిక్షణనిచ్చాడు. తానూ అక్కడే ఉండి, గ్రామాలలోకి వచ్చిన





# పూచిన పూలు

*గానం: ఎ.యస్. నందన,మూడవ తరగతి. టి. ఆమని, నాలుగవ తరగతి, టింబక్టు బడి.*

*డప్పు: ఎం. పోతులయ్య, ఎనిమిదవ తరగతి, టింబక్టు బడి.*

పూసినపూలు ఏమన్నాయి?

విచ్చినపూలు ఏమన్నాయి?

పిల్లల్లారా రమ్మన్నాయి!

లచ్చిక దండలు గుచ్చన్నాయి!

రోజాపూలు ఏమన్నాయి?

జాజిపూలు ఏమన్నాయి?

రాజూ రాణికి ఇమ్మన్నాయి!

మోజుగ వాసన చూడన్నాయి!

వయ్యారము చూడు! వంపు సొంపులు చూడు! "చెల్లీ రావే!"

వానజల్లు వరద చూడు!

పొంగుతున్న సెలయేరులు చూడు! "చెల్లీ రావే!"

చింత చెట్టు చిగురు చూడు!

చెట్టుమీద చిలుక పలుకులు చూడు! "చెల్లీ రావే!"

కుంకుడు చెట్టు పువ్వులు చూడు!

విప్ప చెట్టు మీద - తేనె పట్టును చూడు! "చెల్లీ రావే!"

సీమ గరిక దూది పరుపుల మీద

చిందులేసే లేగదూడను చూడు! "చెల్లీ రావే!"

అంబా అంటూ తన బిడ్డను పిలిచే

తెల్లావును చూడు! దాని ప్రేమను చూడు! "చెల్లీ రావే!"



కొత్తపల్లి ఆగష్టు2009

క్రూరజంతువులను ఆ యువకుల సాయంతో చంపేశాడు. అలా గ్రామీణ సమాజం గురించీ, సంస్థా నిర్మాణం గురించీ, యుద్ధవిద్యలను గురించీ విజయుడు అనేక విషయాలు తెలుసుకున్నాడు.

అంతలోనే దేశాటనకు తండ్రిగారు ఇచ్చిన కాలం అయిపోవటంతో అన్నదమ్ములిద్దరూ రాజధానికి చేరుకున్నారు.

సభలో రాజుగారు "దేశాటనలో మీరు చూసినవీ, చేసినవీ, నేర్చుకున్నవీ ఏమిటో చెప్ప"మని అడిగారు జయవిజయుల్ని.

తను నేర్చుకున్న విద్యను ప్రదర్శించాలని అప్పటికే ఎంతో ఆత్రంగానూ, ఆరాటంగానూ ఉన్న జయుడు, తనతోబాటు తెచ్చుకున్న ఒక సింహం మృతదేహాన్ని సభలోకి రప్పించాడు. ముందుగా దాన్ని అందరికీ ప్రదర్శించి, దానితో ఏం చేయబోతున్నాడో ఎవరైనా ఊహించేలోపు, క్షణాలలో దానికి ప్రాణం వచ్చేట్లు చేశాడు.

జీవం పోసుకున్న ఆ సింహం పెద్దగా గర్జిస్తూ తన ఎదుటే నిలబడ్డ జయుడి మీదికి ఉరికింది. సభ మొత్తం భయంతో ఒక్కసారిగా వణికిపోయింది. సభికులు గందరగోళంగా ఎక్కడివారక్కడ

ద్వారాలవైపుకు పరుగులు తీశారు.

సింహానికి ప్రాణం పోసేటప్పుడు, జయుడు ఇలా జరుగుతుందని అస్సలు ఊహించలేదు. అందువల్ల సింహం మీదికి దూకగానే, చేత ఆయుధంలేక, అతడు ఆత్మ రక్షణ మాట మరచి, సామాన్యుడికి మల్లే ముడుచుకుని కూర్చుండిపోయాడు. అదే క్షణంలో విజయుడు ఒక్క ఉదుటున ముందుకు దూకి, తన కరవాలంతో ఆ సింహాన్ని తిరిగి యమపురికి పంపేశాడు.

సభికులంతా ఊపిరి పీల్చుకున్నారు. అందరూ విజయుడి ధైర్యాన్నీ, నేర్పునూ కొనియాడారు. జయుడు కూడా తమ్ముణ్ని అభినందించాడు. ఆ తరువాత విజయుడు, దేశాటనలో తాను చేసిన పనులను వివరించగానే, సభలోని వారంతా అతన్ని మెచ్చుకుంటూ హర్షధ్వానాలు చేశారు.

ధైర్య సాహసాలతోబాటు నిబద్ధత, ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉన్న విజయుడినే రాజ్యలక్ష్మి వరించింది. జయుడు తమ్మునికి తోడునీడగా వ్యవహరించాడు. విజయుని పాలనలో ప్రజల కష్టాలు అన్నీ తీరి, సంతోషం వెల్లివిరిసింది.





# చెల్లీ రావే

*గానం: ఎ.యస్. గీతిక, సి. కృష్ణవేణి, ఆరవ తరగతి, జి. సంధ్య, ఐదవ తరగతి, టింబక్టు బడి.*

*డప్పు: ఎం. పోతులయ్య, ఎనిమిదవ తరగతి, ప్రకృతిబడి.*



చెల్లీ రావే! సిరిమల్లీ రావే!

అడవితల్లి ఒడిలో

ఆడుకుందమురావె! (2)

పసుపు పచ్చాని చీర

కట్టుకున్న

అడవి తల్లిని చూడు!

ఆమె అందము చూడు! "చెల్లీ రావే!"

కొండ కోన - వాగు వంక

దేవికి ఇవ్వాలి హారతులు... "తేనెల"

గాంగ జటాధర భావనతో - హిమ

శైల రూపమే నిలబడగా

గలగల పారే నదులన్నీ - ఒక

బృంద గానమే చేస్తుంటే..... "తేనెల"

ఎందరో వీరుల త్యాగఫలం - మన

నేటి స్వేచ్ఛకే మూలబలం

వారందరినీ తలచుకొని - మన

మానస వీధిని నిలుపుకొని..... "తేనెల"





# స్నేహం చెడింది

*రచన: ఎ. గాయిత్రి, ఎనిమిదవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

అనగనగా రామాపురం అనే ఒక పల్లెటూరు ఉండేది. ఆ ఊళ్ళో చాలామంది పిల్లలు ఉండేవారు. వారిలో లలిత, రాజులు మంచి స్నేహితులు.

ఒకనాడు ఆ ఊరి పిల్లలందరూ కలిసి ఆడుకుంటున్నారు. అప్పుడు సోము అనే పిల్లవాడు అక్కడున్న పిల్లలతో "ఒరే! మన ఊరి చివరి పెద్ద బంగళా పక్కన ఉన్న పెద్ద పూలచెట్టులోంచి, ఒక్క పువ్వును ఈ రోజు రాత్రికి గనక వెళ్లి తెంపుకొస్తే, వాళ్లకు నేను పది నెమలి ఈకలను ఇస్తాను"అని చెప్పాడు.

రాజుకి నెమలి ఈకలంటే చాలా ఇష్టం. కానీ వాడికి చీకటంటే మాత్రం చాలా భయం. అందులోనూ ఆ రోజున అమావాస్య కూడాను! కానీ ఒకేసారి పది నెమలి ఈకలు వస్తాయనేసరికి వాడికి చాలా ఆశ పుట్టింది. దాంతో వాడు "నేను ఎలాగైనా సరే, ఈ రాత్రికి అక్కడికి వెళ్లి, ఆ పువ్వును తీసుకొచ్చి, నీకు చూపిస్తాను!" అని సోముతో

పందెం కాశాడు.

ఈ విషయం లలితకు తెలిసింది. లలిత చాలా ధైర్యవంతురాలు. ఆమె ఒక టార్చిలైటును తీసుకొని, ఆరోజు రాత్రి రాజు వెంట తనూ పెద్ద బంగళాకి బయలుదేరింది. ఇద్దరూ కలిసి బంగళాను సమీపిస్తుండగా, చీకట్లో రాజు కాలికి ఏదో తగిలినట్లనిపించింది! వెంటనే రాజు భయపడి, గట్టిగా "దెయ్యం!దెయ్యం!" అని అరిచాడు.



అప్పుడు లలిత "భయపడకు రాజూ! నా దగ్గర టార్చిలైట్ ఉంది కదా! అదేమిటో చూద్దాం, ఆగు- ఒక్క నిముషం-" అంటూ అటు వైపుకు టార్చిలైటును వేసింది. చూస్తే అక్కడ ఒక చిన్న కుందేలు- భయం భయంగా రాజుకేసే చూస్తూ ఉన్నది! 'హమ్మయ్య!' అనుకుని ఇద్దరూ ముందుకు నడిచారు.

బంగళా వచ్చేసింది- కానీ రాజుకు మాత్రం మనసులో ఏవేవో అరుపులు వినిపిస్తున్నాయి. అవన్నీ దయ్యాలే అనిపిస్తున్నాయి.





# తేనెల తేటల మాటలతో

*రచన: ఇంద్రగంటి శ్రీ కాంతశర్మ*

*గానం: ఎ. గాయత్రి, ఎనిమిదవ తరగతి, ఎస్. రోజా, తొమ్మిదవ తరగతి, ప్రకృతి బడి, చెన్నేకొత్తపల్లి.*

*డప్పు: ఇ. పోతులయ్య, ఎనిమిదవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి.*

తేనెల తేటల మాటలతో

మన దేశ మాతనే కొలిచెదమా

భావం భాగ్యం కూర్చుకొని - ఇక

జీవనయానం చేయుదమా

సాగర మేఖల చుట్టుకొని - సుర

గంగ చీరగా మలచుకొని

గీతాగానం పాడుకునీ - మన

# జోహారు మా జెండా

*గానం: కె. మల్లికార్జున, నాలుగవ తరగతి, టింబక్టు బడి, అనంతపురం జిల్లా.*

జోహారు మా జెండా నీకు జోహార్

జోహారు మా జెండా మరల జోహార్

మూడు రంగుల జండ, ముక్తి తెచ్చిన జండా

ధర్మ చక్రము నిలిపి నింగికెగిరే జండా - "జోహారు"

ఎంత కథ నడచిందో

ఎంత వెత నడచిందో

గళమెత్తి నీ పాట కలసి పాడే సరికి - "జోహారు.."





చాలా భయం వేస్తోంది. బంగళా గేటు తీసేసరికి, రాజు ఏపనీ చెయ్యలేని స్థితిలోకి వెళ్లిపోయాడు.



అప్పుడు లలిత తనే పెద్ద పూలచెట్టు పైకెక్కి, ఒక పువ్వును కోసుకొని వచ్చింది. ఇద్దరూ చాలా ఆనందపడ్డారు. పువ్వును తీసుకొని వెనక్కి తిరిగారు. కానీ రాజుకు మాత్రం భయం తగ్గలేదు. కటిక చీకటి.. దారి మధ్యలో ఏదేదో కనిపిస్తోంది. మిణుగురు పురుగులు తిరుగుతూ ఉన్నాయి.. ఏవేవో గుర్తుకు వస్తున్నాయి! రాజు అలా భయపడుతూండగానే వాళ్లిద్దరూ ఊరు చేరుకున్నారు. లలిత రాజుకి పువ్వును ఇచ్చేసి, టాటా చెప్పి, వాళ్ల ఇంటికి పోయింది.

ఇక ప్రొద్దున్నే చెట్టు దగ్గర రాజు కోసం పిల్లలంతా ఎదురు చూస్తున్నారు. రాజు ఆ పువ్వును తీసుకెళ్ళి సోముకు ఇచ్చాడు. కానీ, సోము మాట నిలుపుకోలేదు. పది నెమలి ఈకల్ని ఇవ్వలేదు రాజుకు.

"రాత్రి నువ్వు లలితని తోడు తీసుకెళ్లి, ఈ పువ్వును తీసుకు వచ్చావు. -లేకపోతే నీకు ఒక్కడికే అంత ధైర్యం ఎక్కడిది బాబూ!"

అని సోము రాజును ఎగతాళి చేశాడు. రాజు ఒప్పుకోలేదు. తానొక్కడే వెళ్లి వచ్చానని బొంకటం మొదలుపెట్టాడు.

"ఒక వేళ నువ్వు లలితను తోడు తీసుకొని పోకపోతే- అదిగో చూడు , లలిత అక్కడ ఉంది. నువ్వు వెళ్లి, ఆమెను ఒక దెబ్బ కొట్టిరావాలి!" అంటూ మరో పందెం కాశాడు సోము. రాజుకి ఈ పందెం ఇష్టం లేదు. అయినా తను పందెంలో ఓడిపోతే అందరూ తనని వెక్కిరిస్తారని, అతను పోయి లలిత చెంప మీద ఒక్క దెబ్బ కొట్టాడు. దాంతో రాజు ధైర్యాన్ని అందరూ మెచ్చుకున్నారు. సోము రాజుకు పది నెమలి ఈకల్ని ఇచ్చేశాడు.

రాజుకు నెమలి ఈకలు అయితే దొరికాయి- కానీ, ఆ తరువాత లలిత ఇక రాజు ముఖం చూడలేదు. బంగారం లాంటి వాళ్ల స్నేహం ఒక్క పనికిమాలిన పందెం కారణంగా చెడిపోయింది!





# జేజేలమ్మా జేజేలు

*జేజేలు*

*గానం: ఎం.రాశి మరియు ఆర్.శిరీష, ఐదవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి.*

*డప్పు: ఇ. పోతులయ్య, ఎనిమిదవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి.*

జేజేలమ్మా జేజేలు

భారత మాతకు జేజేలు

అమ్మానాన్నకు జేజేలు

గురువులందరికి జేజేలు

తెలుగుతల్లికి జేజేలు

తెలుగుభాషకు జేజేలు.



రండీ ఓ యువకులారా జెండా ఎగురవేద్దాం

మన జెండా ఎగురవేద్దాం 2

కాషాయ రంగురా న్యాయమునకు గుర్తురా 2

రండీ ఓ యువకులార జెండా ఎగురవేద్దాం

మన జెండా ఎగురవేద్దాం 2

తెలుపు రంగు గుర్తురా పవిత్రమైన గుర్తురా 2

రండీ ఓ యువకులార జెండా ఎగురవేద్దాం

మన జెండా ఎగురవేద్దాం 2





# నారాయణ నారాయణ

*రచన: జి. పుష్ప, ఎనిమిదవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

ఒక అవ్వ ఎప్పుడూ- కూర్చున్నప్పుడూ, వంగినప్పుడూ, పైకి లేచినప్పుడూ కూడా "నారాయణ, నారాయణ" అంటూండేది. ఆమె మనవడు విష్ణు ఒకసారి "ఎందుకవ్వా! నువ్వు ఎప్పుడూ `నారాయణ, నారాయణ' అంటుంటావు? ఆ నారాయణుణ్ని ఓసారి నాకు చూపించు" అని అడిగాడు.



"నారాయణుడు ఉన్నాడు; కానీ ఆయన మనకు కనిపించడు రా నాయనా!" అని చెప్పింది అవ్వ.

"అదేంటవ్వా? దేవుడున్నాడంటావు, కానీ కనిపించడంటావు నువ్వు? ఉన్నవాడు కనిపించాలిగా మరి? ఏమో! నేను మాత్రం దేవుణ్ని చూడాల్సిందే. రేపు నన్ను తొందరగా లేపవ్వా!

ఇక్కడ కనబడని దేవుడు మరెక్కడైనా కనిపిస్తాడేమో చూసి వస్తాను నేను!" అని చెప్పి పడుకున్నాడు వాడు.

మరుసటి రోజు ప్రొద్దున్నే అవ్వ విష్ణును లేపగానే, వాడు లేచి, దేవుణ్ని వెతుక్కుంటూ నిజంగానే అడవిలోకి బయలుదేరాడు. నడిచీ, నడిచీ, కొంతకాలానికి అడవిని దాటి ఒక రాజ్యం చేరుకున్నాడు. అక్కడి రాజుగారింటికి వెళ్లి "రాజాగారూ! రాజాగారూ! నేను నారాయణుని దగ్గరకు వెళ్తున్నాను. మీకు ఏదైనా సమస్య ఉంటే నాతో చెప్పండి. దానికి పరిష్కారం కనుక్కొని వస్తాను నేను" అన్నాడు.

ఆ మాటలకు రాజుగారు "చూడు బాబూ! నేను చాలా సంవత్సరాల క్రితమే ఒక చెరువును తవ్వించాను. నీటితో నిండి, పదిమందికీ ఉపయోగపడాల్సిన ఆ చెరువు, ప్రతి సంవత్సరమూ తెగిపోయి, నిరుపయోగమయి పోతున్నది. ఎన్నిసార్లు మరమ్మత్తులు చేయించినా ఫలితం లేకుండా పోతున్నది. ఎందుకలా అవుతున్నదో అర్థం కావటం లేదు. అదేంచేస్తే బాగౌతుందో నారాయణుణ్ని అడిగి తెలుసుకురా" అని చెప్పాడు. "సరే" అని విష్ణు ముందుకు సాగిపోయాడు.





# రింగు రింగుల సాగిపో

*పుస్తకం పేరు: దేశభక్తి గీతాలు*

*సంకలనం: శైలి*

*ప్రచురణ: మోహన్ పబ్లికేషన్, రాజమండ్రి.*

*గానం: ఎ.యస్. గీతిక, ఆరవ తరగతి ఎస్. జానకిబాయి, ఏడవ తరగతి, టింబక్టుబడి, అనంతపురం జిల్లా.*

*డప్పు: సి. వీణ, ఏడవ తరగతి, టింబక్టుబడి, అనంతపురం జిల్లా.*

రింగు రింగుల సాగిపో రంగు రంగుల జెండా

ఓ రంగు రంగుల జెండా 2

జాతీయ జెండరా ఎగురవేద్దాం రండిరా 2

రండీ ఓ యువకులార జెండా ఎగురవేద్దాం

మన జెండా ఎగురవేద్దాం 2

ఆకుపచ్చ రంగురా పాడి పంటల గుర్తురా 2

"నిజం చౌదరీ, నిజమే!" అన్నారు శెట్టిగారు, నిస్సహాయుడై.

"అందువల్ల, నువ్వు నీ అప్పును ఇంతమంది పెద్దల ఎదుట నిలబడి ఒప్పుకున్నావు గనుక, నాకు ఇవ్వాల్సిన వెయ్యి రూపాయలనూ ఈ వడ్డీ వ్యాపారిగారికి ఇస్తావా? నేను నా భూముల్ని విడిపించుకుంటాను?" అన్నాడు చౌదరి.

ఇంతగా ఊహించని శెట్టిగారి నెత్తిన ఈ చివరి మాటలు పిడుగుల్లాగా పడ్డాయి. తనకి తెలీకుండానే తను అప్పు పడ్డట్లు సాక్షుల ఎదుట అంగీకరించాడు! అతనికి ఇక ఏం చేయాలో పాలుపోలేదు. ఒకవేళ తను ఇదంతా కేవలం కట్టుకథేనని, కల్పితం అనీ అంటే, తమ ఒప్పందం ప్రకారం చౌదరికి వెయ్యి రూపాయలు ఇవ్వాలి! అలా కాక అదంతా వాస్తవం అని ఒప్పుకుంటే వెయ్యి రూపాయల్నీ తన మాటకోసం చెల్లించక తప్పదు! ఎటు తిరిగీ వెయ్యి రూపాయలు ఖాళీ! చివరికి శెట్టిగారు లబోదిబోమంటూనే వెయ్యి రూపాయలు వదులుకొని దుకాణం బయటికి నడిచారు!

తను మొదలుపెట్టిన అబద్ధపు కథల పోటీని తానే జీవితాంతం తిట్టుకున్నారు!!



కొత్తపల్లి ఆగస్ట్2009

అలా వెళుతున్న విష్ణుకు దారిలో ఒక పెద్ద పాము కనబడింది. "బాబూ! నువ్వు నారాయణుని దగ్గరికి వెళ్తున్నావని తెలిసింది. చాలా కాలం నుండి నా తల మీద ఒక పుండు ఉన్నది. అది ఎంతకీ నయం అవ్వట్లేదు. అది బాగవ్వాలంటే ఏం చేయాలో కాస్త కనుక్కొని రావా?" అని అడిగింది.

"ఓ! సరేలే! దానిదేముంది? తప్పకుండా కనుక్కొని వస్తాను" అని ముందుకు సాగాడు విష్ణు.




అలా చాలా దూరం నడిచిన తరువాత, విశ్రాంతి తీసుకుందామనుకొని, విష్ణు ఒక చెట్టు కింద ఆగాడు. అది ఒక మామిడిచెట్టు. ఆ చెట్టు నిండా నోరూరించే మామిడి పళ్లు! 'ఒక్క పండు తిందాం' అనుకొని విష్ణు ఒక పండుని కోసి, రుచిచూశాడు. కానీ ఆ పండు చేదుగా ఉన్నది! మరో పండును కోసి చూస్తే, అది కూడా చేదే! "ఏమిటిది! మామిడిపళ్ళు చేదుగా ఉంటాయా?" అని పైకే గట్టిగా అన్నాడు విష్ణు.

అప్పుడు ఆ మామిడిచెట్టు మాట్లాడింది: "చూడు బాబూ! నువ్వు 'నారాయణ స్వామి' దగ్గరకు వెళ్తున్నావని తెలిసింది. నాకో సాయం చేసి పెట్టు. ప్రతి సంవత్సరమూ నేను చాలా కాయలు కాస్తాను. కానీ నా పండ్లన్నీ చేదుగా ఉంటున్నాయి. ఎవ్వరూ వాటిని ఇష్టపడటంలేదు. ఏం చేస్తే నా బాధ తీరుతుందో ఆ స్వామిని కాస్త అడిగిరా బాబూ!" అన్నదది. 'సరే' అని విష్ణు ముందుకు సాగాడు.

ఇంకొంత ముందుకు పోయాక, అతనికి విరగబూసిన మల్లె చెట్టు ఒకటి కనిపించింది. 'ఎంత అందంగా ఉన్నది, ఈ మల్లెచెట్టు!' అని దాని దగ్గరకు వెళ్ళాడు విష్ణు. అంతలో ఆ మల్లెచెట్టు అన్నది: "బాబూ! నేను ఇన్ని పూలు పూస్తాను కదా! ఎవ్వరూ నా పూలకోసం రావటమే లేదు. ఈ ఒంటరితనాన్ని భరించలేకపోతున్నాను. నువ్వు నారాయణుని దగ్గరకు వెళ్తున్నావల్లే ఉంది. ఏం చేస్తే నా యీ బాధ దూరమౌతుందో కాస్త ఆ నారాయణున్ని అడిగి కనుక్కుని రావా?" అని. విష్ణు అందుకు ఒప్పుకుని ముందుకు నడిచాడు.

ఆ తరువాత అతను "నారాయణ, నారాయణ" అనుకుంటూ ముందుకు సాగాడు. ఎంతో అలసిపోయాడు- కానీ తన ప్రయత్నాన్ని మాత్రం వదలలేదు. వెనకడుగు వేయలేదు. అలా పోతున్న విష్ణుకి ఒకనాడు ఒక ముసలాయన కనిపించాడు. ఆ తాత విష్ణుని దగ్గరకు





"సరే, శెట్టిగారూ, మా ముత్తాత తన పంటనంతా అమ్మివేసిన తరువాత, ఇక కొలిచేందుకు ఏమీ ధాన్యం మిగలలేదు. అందువల్ల మీ ముత్తాత ఉద్యోగం ఊడింది. అయితే, వెళ్లిపోయేముందు, అతను మా ముత్తాతను ఒక వంద రూపాయలు అప్పు అడిగాడు. మా ముత్తాతకూడా ఉదారంగా అతనికి అప్పు ఇచ్చాడు."

"నిజం చౌదరీ, నిజమే!" అన్నారు శెట్టిగారు, తల ఊపుతూ.

"బాగుంది" అన్నాడు చౌదరి, వడ్డీవ్యాపారికి కూడా వినబడేటట్లు తన గొంతు పెంచి: " మీ పూర్వీకుడు ఆ అప్పును తీర్చలేదు."

"నిజం, చౌదరీ!" అన్నారు శెట్టిగారు.

"మరి మీ తాతగానీ, మీ నాన్నగానీ, ఎవ్వరూ ఆ అప్పును తీర్చలేదు. ఇప్పటి వరకూ నువ్వుకూడా దాన్ని తీర్చలేదు" అన్నాడు చౌదరి గట్టిగా.

"నిజమే, వాస్తవం!" అన్నారు శెట్టిగారు, ఇంకా కథలోనే లీనమై.

"ఇప్పుడా వంద రూపాయలు అసలూ, చక్రవడ్డీతో కలిసి మొత్తం వెయ్యి రూపాయలైంది. ఆ మొత్తం నువ్వు నాకు ఇప్పుడు అప్పున్నావు!" అన్నాడు చౌదరి.

ధాన్యాన్నిచ్చాడు."

కథ అంత వరకు వచ్చేసరికి, ఇద్దరూ పొలిమేరలుదాటి, పట్నంలోకి ప్రవేశిస్తున్నారు. చౌదరి తన కథను కొనసాగించాడు:

"ఆ సమయంలో మీ ముత్తాత చాలా పేదవాడుగా ఉండేవాడు. అతని పేదరికాన్ని చూసి జాలిపడి, మా ముత్తాత అతన్ని తన సేవకుడిగా ఉంచుకొని, ధాన్యాన్ని కొలిచే పనిని అతనికి అప్పజెప్పాడు."

"నిజం చౌదరీ, నిజం" అన్నాడు శెట్టిగారు.

"రాత్రింబవళ్లూ ధాన్యాన్ని కొలిచీ, కొలిచీ, మీ ముత్తాత క్షీణించిపోయాడు. అతని తెలివితేటలూ అంతంతమాత్రంగానే ఉండేవి - చాలా మొద్దు మెదడు - దాంతో అతను చాలా తప్పులు చేసేవాడు. ఆ తప్పులకు గాను మా ముత్తాత చేతిలో బాగా దెబ్బలు తినేవాడు, పాపం!" "అవును నిజం" అన్నారు శెట్టిగారు.

ఆ సరికి, వాళ్లిద్దరూ చౌదరి అప్పున్న వడ్డీవ్యాపారి దుకాణానికి చేరుకున్నారు. వడ్డీవ్యాపారి కూర్చొనే ఇద్దర్నీ లోనికి ఆహ్వానించాడు. కానీ చౌదరి అతన్ని పట్టించుకోకుండా తన కథను కొనసాగించాడు:





పిలిచి "బాబూ! నాకు చాలా దాహం వేస్తోంది. తాగడానికి కొన్ని నీళ్లు తెచ్చి ఇవ్వు నాయనా!" అని అడిగాడు.

'సరే' అని విష్ణు నీళ్లకోసం వెతికాడు. దగ్గరలోనే ఒక చిన్న నీళ్లగుంత కనిపించింది అతనికి. కానీ నీళ్లను తీసుకెళ్ళేందుకు పాత్ర ఏదీ లేదే!? కొంచెం ఆలోచించిన మీదట, విష్ణు తన కండువాను ఆ నీళ్లలో తడిపి, తాత దగ్గరికి తీసుకెళ్ళి, "తాతా! దీన్ని పిండు. నీళ్ళు వస్తాయి" అని చెప్పాడు. విష్ణు తెలివితేటలను మెచ్చుకొన్న తాత "మనవడా! నువ్వెవరు? ఎక్కడికెళ్తున్నావు?" అని అడిగాడు.

"నారాయణుణ్ని చూసేందుకు" అన్నాడు విష్ణు.

"నారాయణుణ్ని చూడాలని ఎందుకు అనుకుంటున్నావు?" అని అడిగాడు తాత.

"మా అవ్వ ఎప్పుడూ 'నారాయణ, నారాయణ' అంటూ ఉంటుంది. కానీ ఆమెకు ఎన్నడూ ఆ నారాయణుడు కనిపించలేదు. నేనైనా ఆవిడ కోరిక తీరుద్దామనుకున్నాను.,ఆ నారాయణుడి కోసం వెతుక్కుంటూ పోతున్నాను" అని చెప్పాడు విష్ణు. ఆపైన తను దారిలో కలిసిన వాళ్లందరి సమస్యల గురించి కూడా చెప్పాడు.

తాత అన్నాడు: "నారాయణుని గురించైతే నేనేమీ చెప్పలేను; కానీ మిగిలినవాళ్ళ సమస్యల్ని మాత్రం తీర్చగలను. గత జన్మలో ఆ మల్లెచెట్టు ఒక అమ్మాయిగా పుట్టింది. అప్పుడు ఆ పిల్ల చాలా పూలనూ, పూతీగలనూ కాళ్లతో అదేపనిగా తొక్కుకుంటూ పోయేది. అందుకే ఈ జన్మలో ఆమెకు ఇలా జరుగుతున్నది" అని.

"మరి, దానికి ఏమీ పరిష్కారం లేదా, తాతా?" అని అడిగాడు విష్ణు.

"లేకేమి? ఉంది! ఆ చెట్టు పువ్వులను ఎవరైనా ఒక రాణి తన తలలో ముడుచుకుంటే, ఆ తరువాత ఆ చెట్టు పూలను అందరూ వాడతారు" అన్నాడు తాత.

తర్వాత మామిడి చెట్టు గురించి అడిగాడు విష్ణు.

"ఆ మామిడి చెట్టు కింద బిందెడు బంగారం ఉంది. దానిని దోవలో పోయే దాసప్పకి ఇస్తే, ఆ మామిడి కాయలు తియ్యగా పండుతాయి" అన్నాడు తాత.

'సరే'నని పాము గురించి అడిగాడు విష్ణు.

"ఆ పాము పుట్టలో ఒక వజ్రాల హారం ఉంది. దానిని దోవలో పోయే దాసప్పకు ఇస్తే, ఆ పాముకు పుండు మేలవుతుంది" అని చెప్పాడు





ఎత్తి తన తలమీద పెట్టుకున్నాడు!"

"నిజమే చెబుతున్నావు చౌదరీ, నిజం!" అన్నారు శెట్టిగారు, అర్థం పర్థం లేని ఆ ప్రేలాపనకు మనసులోనే నవ్వుకుంటూ.

"సరే, అప్పుడు, మా పూర్వీకుడు గ్రామం మొత్తాన్నీ తన తల మీదికి ఎక్కించుకొని, వాన కోసం వెదుకుతూ బయలుదేరాడు. వాన ఎక్కడ పడుతుంటే అక్కడికల్లా వెళ్లి, ఆయన తన తలమీదున్న పొలాల్లోకీ, చెరువుల్లోకీ ఆ నీటినంతా సేకరించాడు. ఆపైన, ఆయన తోటి చౌదరీలందరినీ పొలాలుదున్ని, విత్తమన్నాడు. అప్పుడు వచ్చినంత చక్కని పంట ఏనాడూ రాలేదు మన ఊరిలో. జొన్న దంట్లు, గోధుమ మొక్కలు ఆకాశాన్ని దాటాయి.

"నిజం, చౌదరీ, నిజం! చక్కగా చెబుతున్నావు!" అన్నారు శెట్టిగారు.

"సరే, ఆ పైన, పండిన ధాన్యాన్నంతా ఒక చోటుకి చేర్చారు. కానీ అది ఎంత ఎక్కువ ఉన్నదంటే, దాన్ని నిలువ చేసేందుకు స్థలం చాలలేదు. దేశం నలుమూలలనుండీ వర్తకులు అద్భుతమైన ఆ పంటను చూసి, కొనేందుకు వచ్చారు. అలా మా పూర్వీకుడు బహు సంపదను ఆర్జించాడు: అయితే ఆ సందర్భంలో ఆయన వేల రూపాయల్ని పేదలకు పంచిపెట్టాడు; ఆకలిగొన్నవారికి అన్నం పెట్టాడు.

తీర్చేవాడు. చక్రవర్తుల, రాజుల శాసనాలకంటే, ఆయన తీర్పుల్నే ప్రజలు అధికంగా విశ్వసించేవాళ్లు. అంతేకాదు, ఆయన దుష్టులకు సింహస్వప్నంగాను, భీమసేనుడికంటే బలంగానూ ఉండేవాడు.

"నిజం, చౌదరీ, వాస్తవం!" అన్నారు శెట్టిగారు.

"సరే, అయితే, ఒకసారి మన గ్రామంలో చాలా పెద్ద కరువు ఏర్పడింది. వానల్లేవు. బావులు, నదులు, చెరువులు అన్నీ ఎండిపోయాయి. మహా వృక్షాలుకూడా వలవలా మాడిపోయాయి. పశువులకు మేతలేక కృశిస్తున్నాయి. పక్షులు, జంతువులు అన్నీ ఎక్కడికక్కడ చచ్చిపోతున్నాయి. అప్పుడు మా ముత్తాత గ్రామంలోని చౌదరీలందరినీ పిలిచి, 'సోదరులారా, మన నిలువలన్నీ అయిపోవస్తున్నాయి. పరిస్థితి ఇలాగే ఉంటే ప్రజలంతా ఆకలితో మాడి చావటం ఖాయం. ఒక పని చేయండి. మీరంతా మీ మీ పొలాల్ని నాకు ఆరు నెలలపాటు ఇచ్చేశారంటే, వాటిలో బంగారం పండిస్తాను' అన్నాడు."

"చౌదరీలందరూ సంతోషంగా వాళ్లవాళ్ల పొలాలను ఇచ్చేశారు. అప్పుడు మా ముత్తాత నడుం బిగించాడు- వెయ్యి ఎకరాలకు పైబడిన నేల ఉన్న గ్రామాన్ని- మొత్తాన్నీ- ఒక్క ఉదుటున పెళ్లగించి,



కొత్తపల్లి ఆగష్ట్2009

తాత.

ఇక రాజుగారి గురించి అడిగాడు విష్ణు. "రాజు దోవలో పోయే దాసప్పను తెచ్చి, ఇంట్లో పెట్టుకొని, చదివించి, రాజును చేస్తే అతనికి మేలు జరుగుతుంది. సమస్యలన్నీ తీరిపోతాయి" అని చెప్పాడు తాత.

తన మాట ఎలా ఉన్నా మిగిలిన వారందరి సమస్యలకూ పరిష్కారం దొరికిందన్న సంతోషంతో వెనక్కి తిరిగాడు విష్ణు.

తొలుత ఎదురైన మల్లెచెట్టుతో, దాని సమస్యకు పరిష్కారం చెప్పాడు. అప్పుడా మల్లెచెట్టు "వేరే ఎవరో ఎందుకుగాని, నువ్వే నా పువ్వులను కోసుకెళ్లి రాణిగారికి ఇవ్వరాదూ?" అన్నది.

"సరే"నని, కొన్ని పువ్వులను కోసుకుని ముందుకు పోతూ, ఆ తర్వాత ఎదురైన మామిడి చెట్టుతో దాని సమస్య ఎలా తీరగలదో చెప్పాడు విష్ణు.

అప్పుడా మామిడిచెట్టు "వేరే ఎవరున్నారు ఇక్కడ? నువ్వే తీసుకో, ఆ బిందెడు బంగారాన్నీ!" అన్నది.

"సరే"నని ఆ బంగారం తీసుకొని ముందుకు సాగాడు విష్ణు.

ఆ తరువాత ఎదురైన పాముకు కూడా పరిష్కారం చెప్పాడు. ఆ పాము తన పుట్టలో పడిఉన్న రత్నాలహారాన్ని తెచ్చి, విష్ణుకే ఇచ్చింది.



చివరకు రాజుని కలిసి అతని సమస్యకూ పరిష్కారం చెప్పాడు విష్ణు.

"ఎవరినో తెచ్చి ఇంట్లో పెట్టుకునేదెందుకు? నువ్వే ఉండు!" అని, రాజుగారు విష్ణుకు అర్ధరాజ్యమిచ్చి, విష్ణును, అవ్వనూ తనతోబాటే ఉంచుకున్నారు.

అంతలోనే విష్ణుకు తను నారాయణుణ్ని కలుసుకోలేదని గుర్తుకువచ్చింది. తన మతిమరుపుకు బాధపడుతున్న విష్ణుతో అవ్వ అన్నది: "దేవుడు ఏ రూపంలోనైనా ఉంటాడు - ఎక్కడైనా ఉంటాడు విష్ణూ! కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేస్తే ఆ దేవుడు మనల్ని చల్లగా చూస్తాడు, కనికరిస్తాడు. నువ్వు నారాయణుణ్ని చూడలేదని బాధ పడవలసిన అవసరం లేదు. నీకు కనిపించిన ఆ ముసలాయన ఎవరనుకుంటున్నావు? ఇంకా అర్థంకాలేదా? ఆ నారాయణుడే!" అని.





"అవును సేఠ్జీ, నిజం!" అన్నాడు చౌదరి.

"మేం బయట పడేసరికి, పూర్తిగా వేరే దేశంలో ఉన్నాం. నిజానికి అది ఈ గ్రామమే. మా తండ్రిగారు, ఒకప్పుడు ప్రధాన మంత్రిగా ఉన్న వ్యక్తి, ఇప్పుడు వ్యాపారం మొదలుపెట్టారు. ఆయన తర్వాత నేనూ దాన్ని కొనసాగిస్తున్నాను. యువరాణి - మా తల్లిగారు - ఈ మధ్యే గతించారు. అదీ నా కథ!" అని ముగించారు శెట్టిగారు.

"అద్భుతంగా ఉంది శెట్టిగారూ. చాలా వాస్తవంగా ఉంది" మెచ్చుకున్నాడు చౌదరి. "ఇప్పుడు నేను చెప్పే కథను వినండి. ఇది మీ కథంత అద్భుతమైనదేమీ కాదు; కానీ ఇదీ వాస్తవమైన కథే: మా ముత్తాతగారు ఊరంతటికీ ధనికుడైన చౌదరి. ఆయన అందంలోనూ, మానమర్యాదల్లోనూ, తెలివితేటల్లోనూ ప్రత్యేకంగా ఉండేవారు. అందరూ ఆయన్ని మెచ్చుకునేవారు. గ్రామపెద్దగా ఆయన పేదసాదల్ని కాపాడేవారు. గ్రామ సభల్లో ఎప్పుడూ పేదల పక్షం వహించేవాడు. ఏమీ లేనివారికి తన ఎద్దుల్ని ఇచ్చి వ్యవసాయం చేయించేవాడు. ఇతరుల పంటల్ని కోయటంలో సాయం చేసేందుకుగాను మనుషుల్ని పంపించేవాడు. అంతేకాదు, ఆయన ధాన్యాగారంలోని ధాన్యం, పాల కేంద్రంలోని పాలు ఎవరైనా వాడుకోవచ్చు. చుట్టుపక్కల గ్రామాల్లో అనేక తగాదాలను ఆయనే

ఒక దోమ కడుపులోని రాజ భవనంలో నివసిస్తున్నాం" అని.

"ఓహో, గుర్తుకొచ్చింది" అన్నదామె - "ఓ పదిహేను నిమిషాల క్రితం కావచ్చు, నేనో దోమను చూశాను - అది నా చేతిమీద కుట్టింది. ఇదిగో, అది కుట్టిన చోట ఎర్రగా దద్దు ఏర్పడింది-చూడండి! నాకు చాలా నొప్పి పుట్టింది కూడా. బహుశ: ఆ దోమే మిమ్మల్ని నా చేతిలోకి గుచ్చి ఉండవచ్చు. నేను ఆ దద్దురును గట్టిగా ఒత్తితే, ఆవగింజంత రక్తపు బొట్టు నల్లగా రాలి, మరుగుతున్న ఈ నీళ్లల్లో పడింది. మీరు ఆ బొట్టులో ఉంటారని నేను ఊహించనైనా లేదు" అన్నది. ఆ క్షణంలో నాకు అర్థమైపోయింది, నేను పదహైదు సంవత్సరాల అబ్బాయిలాగా కనబడుతున్నా, అలాగే ప్రవర్తిస్తున్నానుకూడానూ, నిజానికి నా వయసు పదహైదు నిముషాలేనని. ఆ కొద్ది సమయంలోనే నేను పుట్టాను, పెరిగాను; మా తండ్రిగారూ, మీ నాన్నా ఇద్దరూ పదహైదు సంవత్సరాల ముసలివాళ్లయ్యారు. నేను ఇప్పుడు పెద్దవాడిలాగా కనబడుతున్నాను, కానీ నిజానికి నా వయసు ఇంకా పది సంవత్సరాలే. నేను వేడిగా మసిలే ఆ దోమ గర్భంలో పదహైదు నిముషాల్లోనే చాలా ఎదిగాను కదా! దాని ప్రభావమన్నమాట, ఇదంతా!"





# ఆడే-పాడే దయ్యాలు

*రచన: టి.శివకుమార్, ఎనిమిదవ తరగతి, ప్రకృతి బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

ఒక ఊళ్లో ఒక గుడ్డోడు, ఒక చెవిటోడు ఉండేవాళ్లు. వాళ్లకి ఏ పనీ చేతనయ్యేది కాదు పాపం. పనులు చెయ్యలేనందుకుగాను వాళ్లను అందరూ తిడుతూ ఉండేవాళ్లు.

కొంతకాలానికి గుడ్డోడికి, చెవిటోడికీ పెళ్ళిళ్లయ్యాయి. భార్యలు గట్టివాళ్ళే. ఎలాగైనా సరే, తమ భర్తలచేత పనులు చేయించాలని వాళ్లు పట్టు పట్టి, ఒకనాడు వాళ్లిద్దర్నీ కట్టెలకోసం అడవికి పంపారు. చేసేదేమీలేక, మిత్రులిద్దరూ ఒకరికొకరు సాయంగా అడవికి పోయారు. అయితే వెనక్కి వచ్చేలోగా చీకటి పడింది! ఇక దిక్కు తెలీక, వాళ్లిద్దరూ ఆ అడవిలోనే ఎక్కడో ఆగిపోయారు.

అసలే అడవి; ఆపైన చీకటి! పైపెచ్చు జంతువుల అరుపులు-శబ్దాలు! చెవిటోడికి చీకటి భయమైతే, గుడ్డోడికి శబ్దాల భయం! ఇక వాళ్ళిద్దరూ బిక్కు బిక్కుమంటూ, భయపడుకుంటూ ఆ అడవిలో

చెరోవైపు తిరిగి కూర్చున్నారు.



వాళ్లు అలా కూర్చున్న కాసేపటికి, ఎక్కడి నుంచో సన్నగా వెలుగు మొదలైంది! వెలుగుతోబాటు గజ్జెలమోతలు, రాగాలు వినపడసాగాయి! ఇంకొంచెం సేపట్లోనే ఒక దెయ్యం ఆడుతూ, మరొక దెయ్యం పాడుతూ గుడ్డోడు, చెవిటోళ్ల ముందుకు దూకాయి. ఆ చిరుచీకట్లో మిత్రులకు ఇద్దరికీ అవి దెయ్యాలని తెలియలేదు. కానీ, వారికి మాత్రం ఆ ఆటాపాటా బాగా నచ్చాయి.

"ఆహా ఏమి ఆట!" అని చెవిటోడు అన్నాడు. "ఆహా ఏమి పాట!" అని గుడ్డోడన్నాడు. "భలే ఆట - భలే పాట" అంటూ ఇద్దరూ ఆ ఆటపాటలను అభినందించారు. నిజంగా సంతోషపడ్డారు.

దెయ్యాలు రెండింటికీ మిత్రుల పొగడ్తలు మహదానందాన్ని కలిగించాయి. పాడే దెయ్యం గుడ్డోడి ముందుకు పోయి "నా పాట బాగుందా? మీకు అంతగా నచ్చిందా?" అని అడిగింది. గుడ్డోడు సమాధానమిస్తూ, "అవునవును! నాకు బాగా నచ్చింది. కానీ పాపం, ఆయనకు చెవిటి. నీ శ్రావ్యమైన పాటను వినలేడు!" అన్నాడు జాలిగా.





నుండీ మీ నాన్నగారు మా తండ్రిగారి సేవకుడిగా, ద్వార పాలకుడిగా ఆయన సన్నిధిలోనే ఉన్నాడు."

"నాకు పదిహేను సంవత్సరాల వయసు ఉన్నప్పుడు మా రాజ భవనం మీద, ఎలా కురిసిందో ఏమో, మరిగే నీళ్ల వర్షం పడింది. ఆ వేడికి మా భవనం పూర్తిగా కరిగిపోయి, మేమంతా కాలే-కాలే సముద్రంలోకి విసిరేయబడ్డాము. చాలా కష్టాలు అనుభవించిన తరువాత, నేను, మా నాన్నగారు, రాకుమార్తె, మీ నాన్న - నలుగురమే ఒడ్డుకు చేరుకున్నాం. తీరా ఒడ్డుకు చేరి, పైకెక్కి చూస్తే ఏముందనుకున్నావు? వంటగది! అక్కడున్న వంట మనిషి మమ్మల్ని చూసి వణికిపోయింది!

మేమందరం మనుషులమేననీ, దయ్యాలంకామనీ ఆమెని ఒప్పించేసరికి తల ప్రాణం తోకకు వచ్చింది. ఆమె అన్నది - "మీరంతా మంచివాళ్లే, కానీ నా చారే కదా, పాడైంది? నేను చేపల్ని ఉడకబెడుతున్న నీళ్లలోకి వచ్చిపడాల్సిన అవసరం ఏం వొచ్చిపడింది, మీకు?" అని.

మేం ఆమెకు క్షమాపణలు చెప్పుకుని, అన్నాం - "మాకు అసలు మేం ఆ కుండలోకి ఎలా వచ్చిందీ అర్థం కాలేదు. గత పదిహేనేళ్లుగా మేం

ద్వారాలు ఉన్నాయి. వాటిలోని ఒక కిటికీలో నిలబడి, అత్యంత సుందరమైన యువతి ఒకామె కనిపించింది. అయితే రైతులా కనిపిస్తున్న దుర్మార్గుడొకడు (ఆమె వెనకనుండి) ఆమెపైకి దాడిచేస్తున్నాడు. అప్పటికే వీరుడుగా పేరుగన్న మా నాన్నగారు ఒక్కసారిగా ముందుకు దూకి, దోమనోటిలోకి దూరాడు. అక్కడి నుండి దోమ కడుపులోకి పరుగెత్తేసరికి అంతా చీకటిగా ఉంది. దారి కనబడటం లేదు".

"నిజం. చక్కగా చెప్పారు!" మెచ్చుకున్నాడు చౌదరి.

"కొద్దిసేపటి తరువాత, చీకటి అంతా కరిగిపోయింది. ఇక ఆ వెలుతురులో మా నాన్నగారికి ఆ రాజ భవనం, ఆ రాకుమారి, ఆ దుర్మార్గపు రైతూ అందరూ మళ్లీ కనబడ్డారు. వీర యోధుడైన మా తండ్రిగారు కత్తి చేత బూని ఆ దుర్మార్గుని వైపుకు దూకారు. తీరా చూస్తే ఆ దుర్మార్గుడు ఎవరనుకుంటున్నావు? మీ నాన్నే!! అలా వాళ్లిద్దరూ దోమ కడుపులో సంవత్సర కాలం పోరాటం చేశారు. చివరికి మీ నాన్న ఓడిపోయి, మా తండ్రిగారి కాళ్ల మీద పడి శరణు వేడాడు. దయాశీలి గనక, మా నాన్నగారు వాడిపై దయతలచి, క్షమించి వదిలిపెట్టారు. ఆ తర్వాత ఆయన రాకుమార్తెను పెండ్లాడి ఆ రాజ భవనంలోనే నివసించారు. నేను అక్కడే పుట్టాను. ఆనాటి





దాంతో దెయ్యం చెవిటోడికి మాటలు వినిపించేలా చేసింది.

అంతలోనే ఆడే దెయ్యం చెవిటోడి ముందుకు పోయి, "నేను నాట్యం బాగా చేస్తున్నానా? నా నాట్యం నచ్చిందా, నీకు? " అని అడిగింది.

"అద్భుతంగా ఉంది! నాకైతే చాలా బాగా నచ్చింది. కానీ పాపం! ఆయనకే- కళ్లు అస్సలు కనపడవు" అన్నాడు చెవిటోడు సమాధానమిస్తూ.



"అవునా! అయితే చూడు!!" అని ఆడే దయ్యం గుడ్డోడికి చూపు తెప్పించింది.

అలా వైకల్యాలు పోగొట్టుకున్న మిత్రులిద్దరూ కృతజ్ఞతతో దెయ్యాలనూ, వాటి శక్తులనూ, వాటి ఆటపాటల్నీ ఒకటే పొగిడేశారు. వారి పొగడ్తలకు మరింత ఉబ్బిపోయి, దెయ్యాలు రెండూ పట్టరానంత సంతోషంతో, ఇంకా ఉత్సాహంగా ఆడిపాడాయి.

వాటి ఆటపాటల్ని చూస్తూ ఆ రాత్రంతా అడవిలోనే ఆనందంగా గడిపేసిన మిత్రులు, తెల్లవారాక ఇళ్లు చేరారు!

# కొబ్బరి బండ

*రచన: టి. శివకుమార్, ఎనిమిదవ తరగతి, ప్రకృతి బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

ఒక నది ఒడ్డున ఒక ఎలుక, ఒక చీమ, ఒక కప్ప, ఒక ఈగ నివసిస్తూండేవి. ఆ నది ఒడ్డున కొబ్బరి చెట్లు, తాటి చెట్లు చాలా ఉండేవి. అక్కడే ఒక పెద్ద బండ ఉండేది. దాని పేరు 'కొబ్బరి బండ'. కొబ్బరి బండ మీద కప్ప, ఈగ, ఎలుక, చీమలకు కావలసినంత తాటి కొబ్బరీ, టెంకాయ కొబ్బరీ దొరికేవి.



అయితే, వీటిలో చీమ, ఎలుకలు - కప్ప, ఈగలతో కలిసేవి కావు. కప్ప-ఈగ రెండూ మొద్దువనీ, తెలివి తక్కువవనీ చీమ-ఎలుక అనుకునేవి. వాటిని వెక్కిరించేవి. వాటిని తమనుంచి దూరంగా ఉంచేవి. కానీ కప్ప-ఈగ





నాన్నగారు ప్రధానమంత్రి అయ్యారు - కానీ ఆయనకు ఆ పని నచ్చక, దాన్ని వదిలిపెట్టి, విదేశాలకు వెళ్లారు. ఆయన తన యాత్రలో ఒంటికాలు మనుషులు చెట్లనుండి తలక్రిందులుగా వేలాడుతూ బ్రతకటం, ఒంటి కన్ను రాకాసులు తిరగటం, ఆకుపచ్చ కోతులు ఎగురుతుండటం లాంటి అద్భుతాలను అనేకం చూశారు."

"ఒకసారి మా నాన్న చెవిదగ్గర ఒక దోమ 'గుయ్(' అని తిరుగుతూ ఉండిందట. ఆయనకు ఏం చేయాలో పాలుపోలేదు - నీకు తెలుసుగదా, మేం కోమట్లం - ఏ ప్రాణినీ చంపటానికి లేదు-"

"అవును శెట్టిగారూ, నిజం చెబుతున్నారు."

"ఇక అప్పుడు, మా తండ్రిగారు ఏం చేశారనుకుంటున్నావు? మోకాళ్ల మీద నిలబడి ఆ దోమను ప్రార్థించారు, దయచూపమని. అప్పుడా దోమ చాలా సంతోషపడి, ఇలా అన్నది: "అత్యంత శ్రేష్టుడైన ఓ శెట్టీ!, ఈనాటి వరకూ నీ అంత ఉత్తముడు నాకు కనిపించలేదు. నీ కోసం ఏదైనా చేయాలని నా మనస్సు తహతహలాడుతున్నది." ఇలా అని, ఆ దోమ తన నోటిని తెరిచింది. ఆ నోటిలో , మెరిసే బంగారంతో చేసిన పే...ద్ద రాజభవనం ఒకటి మా తండ్రిగారికి దర్శనమిచ్చింది. ఆ భవనానికి అనేకానేక కిటికీలు, తలుపులు,

ప్రధానమంత్రిగా నియమించుకున్నారు."

"నిజమేనండీ. అక్షరాలా నిజం!" ఒప్పుకున్నాడు చౌదరి.

"ఆ తర్వాత చాలా సంవత్సరాలకు, రాజుగారికి అత్యంత సన్నిహితుడిగా మా ముత్తాత పదవీ విరమణ చేసినప్పుడు, ఆయన స్థానంలో మా తాత ప్రధాన మంత్రి అయ్యాడు. అయితే మా తాత విలాసంగా బ్రతికి, తన బాధ్యతల్ని కొంచెం సరిగ్గా నిర్వహించలేదు. దాంతో రాజుగారికి కోపం వచ్చి, ఆయన్ని ఏనుగులతో తొక్కించమని ఆజ్ఞాపించారు. మా తాతను కట్టేసి, ఒక మదపుటేనుగు ముందు పడేశారు. కానీ ఏమైందో తెలుసా? అది మా తాతను చూడగానే శాంతించి, ఆయన ముందు సాగిలపడి మొక్కింది! ఆపైన ఆయన్ని మెల్లగా తొండంతో ఎత్తి, మూపు మీద కూర్చోబెట్టుకుని ఊరేగించింది!"

"నిజం శెట్టిగారూ. నిజం!" అన్నాడు రైతు

"రాజుగారు అత్యాశ్చర్యకరమైన ఈ సంఘటనను చూసి ఎంతగా చలించిపోయారంటే, ఆయన మా తాతను తిరిగి ప్రధాన మంత్రిగా చేసుకొని, ఆర్భాటంగా ఉత్సవాలు నిర్వహించి, జీవితాంతమూ ఆయన శిష్యుడిలా మెలిగారు. ఆయన చనిపోయిన తర్వాత మా





మాత్రం వాటినీ కలుపుకుపోయేందుకు ప్రయత్నించేవి.

కప్ప-ఈగ ప్రతిరోజూ ఉదయాన్నే నిద్రలేచి, ఆహార సంపాదన కోసం తొందరగా బయలుదేరి, నడుచుకుంటూ కొబ్బరి బండకు బయలుదేరేవి. కానీ ఎలుక-చీమ మాత్రం ఆలస్యంగా నిద్ర లేచేవి. అయితే, అవి తాటికాయ చిప్పలతో ఒక బండిని చేసుకొని పెట్టుకున్నాయి! దానిలో ఎక్కి కూర్చొని, అవి కప్ప-ఈగల కంటే ముందుగా కొబ్బరి బండ మీదికి చేరుకునేవి. అంతేకాదు; అక్కడ అవి తమకు నిజంగా కావల్సిన ఆహారంకంటే ఎక్కువ ఆహారాన్ని బండిలో వేసుకొని తీసుకు పోయేవి. పాపం! వెనకగా పోయిన కప్ప, ఈగలకు ఏమీ దొరికేది కాదు. సరిపడేంత ఆహారం దొరకక కప్ప-ఈగ చాలా కష్టాలుపడేవి.

ఇలా ఉండగా, ఒకసారి పెద్ద గాలివాన ఒకటి వచ్చి పడింది. ఆ గాలివానకు అక్కడి నది పొంగింది; నేలంతా చిత్తడి చిత్తడిగా, బురదమయం అయిపోయింది. ఎక్కడచూసినా నీళ్లు, బురద! అలాంటి కష్ట సమయంలోకూడా కప్పకేమీ ఇబ్బంది లేకపోయింది! -ఎందుకంటే కప్ప ఉభయజీవి కదా! అది నీళ్లలో చక్కగా అటూ ఇటూ ఈదులాడుతూ, దొరికినదాన్ని తిన్నది.







ప్రశ్న ఏంటంటే - "మా వంశంలోకెల్లా అతి గొప్ప మందమతి ఎవరౌతారు" అని. "లాహిర్ సింగ్ చౌదరి" అని జవాబిచ్చిందా ప్రతిమ. అస్సలు తడుముకోకుండా!" నవ్వుతూ ఆపాడు శెట్టి - ఎందుకంటే ఇప్పుడతని ఎదురుగా ఉన్న చౌదరి పేరే- లాహిర్ సింగ్, మరి!



ఆ కుళ్లు హాస్యం చౌదరి మనసుకు శూలం లాగా గుచ్చుకున్నది. అయినా అతను అమాయకపు ముఖాన్ని పెట్టుకుని "బాగుంది. బాగుంది. నిజం! నిజం!!" అన్నాడు. అయితే అదే క్షణంలో, ఈ శెట్టికి చిరకాలం గుర్తుండే జవాబుని, అతని బాషలోనే ఇవ్వాలని మనసులోనే నిశ్చయించుకున్నాడు చౌదరి.

"సరే, అప్పుడేమైందంటే.."కొనసాగించాడు శెట్టి." ఆ బంగరు ప్రతిమ పేరు ప్రఖ్యాతులు దేశమంతటా వ్యాపించి, చివరికి రాజుగారి చెవిన పడ్డాయి. రాజుగారు మా ముత్తాతను సభకు పిలిపించుకొని, ఆ ప్రతిమను అడిగి తీసుకున్నారు. బదులుగా మా ముత్తాతనే తన




"ఆయన అక్కడ కొన్నాళ్లు నివాసం ఉండి, చాలా సంపద గడించాడు. చివరికి మన దేశానికి తిరిగివస్తూ అక్కడి వింత వస్తువులను చాలావాటిని తన వెంట తెచ్చాడు. వాటిలో ఒకటి, మాట్లాడే బంగారు ప్రతిమ. దాన్ని ఎంత తెలివిగా తయారుచేశారంటే, ఎలాంటి ప్రశ్నలడిగినా అది సమాధానం చెప్పగలదు.

"నిజమే" ఒప్పుకున్నాడు చౌదరి.

ఆయన మన దేశానికి తిరిగి వచ్చాక, చాలామంది వచ్చి , ఆ బంగరు ప్రతిమను ప్రశ్నలడిగి, తమ భవిష్యత్తు ఎలా ఉండబోతున్నదో తెలుసుకున్నారు. అది ఇచ్చే సమాధానాలు అందరికీ ఆశ్చర్యాన్నీ, తృప్తినీ కలిగించాయి. ఆ సమయంలో ఒకసారి, మీ ముత్తాత మా పూర్వీకుని దగ్గరకు వచ్చాడు- మాట్లాడే ప్రతిమని కొన్ని ప్రశ్నలు అడుగుదామని. ఆయన అడిగాడు - "అందరిలోకీ తెలివైన వాళ్లు ఏ కులం వాళ్లు?" అని. దానికి ఆ ప్రతిమ సమాధానం ఇచ్చింది - "కోమట్లు" అని. ఆ తర్వాత ఆయన అడిగాడు- "అందరిలోకీ మూర్ఖులు ఏ కులం వాళ్లు?" అని. అప్పుడా ప్రతిమ "చౌదరీలు" అని సమాధానం ఇచ్చింది. మీ ముత్తాత చివరికి అడిగిన





ఇక ఈగేమో, ఎగురుకుంటూ పోయి, ఒక చెట్టు తొర్రలోదూరి వానకు చిక్కకుండా, వెచ్చగా కూర్చున్నది.

చీమ-ఎలుక చాలా కష్టపడ్డాయి. చీమ పుట్టలోకి నీళ్ళు వచ్చాయి.ఎలుక కన్నం అయితే నదిలో మునిగిపోయింది. అయినా చీమ-ఎలుక కూడా ఎక్కడెక్కడో దాక్కుని తమను తాము కాపాడుకున్నాయి.

వర్షం ఆగిపోయాక, కప్ప-ఈగ రెండూ, ఆహారం కోసం కొబ్బరి బండ మీదికి ఏమాత్రం శ్రమ లేకుండా త్వరగా వెళ్లగల్గాయి. కానీ ఎలుక-చీమ మాత్రం ఆ నీళ్లల్లోంచి బండ మీదికి ఎక్కలేకపోయాయి.

అయితే కొంతకాలానికి వాటికొక ఉపాయం తోచింది. ఒక పెద్ద కొబ్బరి చిప్పను తీసుకొని, అవి రెండూ అందులో కూర్చొని, ఒక టెంకాయ పుల్లని తెడ్డుగా చేసుకొని, పడవలో మాదిరి, నిదానంగా అవి కొబ్బరిబండ మీదికి ఎక్కగల్గాయి!

కానీ అప్పటికే చాలా ఆలస్యమయిందన్న విషయం ఆ రెండింటినీ నిలువనియ్యలేదు. అవి అనుకున్నాయి "బండ మీదకు ముందుగా వెళ్లిన కప్ప-ఈగ మన వంతు ఆహారాన్ని కూడా ఖాళీ చేసేసి ఉంటాయి"ని.

కానీ, నిజానికి ఆకలి బాధ తెలిసిన కప్ప-ఈగ తమకు కావలసినంత మాత్రమే తీసుకుని, వెనకగా వచ్చే వారి కోసం కూడా అహారాన్ని మిగిల్చాయి.

తమకు ఇక ఆహారం దొరకదనీ, తాము ఆకలితో మాడిచావటం ఖాయమనీ అనుకుంటూ, నిరాశతో మెల్లగా బండమీదకు పోయిన చీమ-ఎలుకలకు, అక్కడ చాలినంత ఆహారం కనబడ్డది!

ఆబరాగా కడుపులు నింపుకొని అటూ ఇటూ చూస్తే, ఆ బండమీదే ఓ పక్కన కూర్చొని, తమకు కావలిసినంత ఆహారాన్ని మాత్రమే తీసుకుని తింటున్న కప్ప-ఈగ కనిపించాయి వాటికి. ఆ క్షణంలో వాటికి కప్ప-ఈగల ఉన్నతత్వం అర్ధమైంది. తాము గతంలో చేసినట్లు, అవి దొరికినదంతా తినేసి ఉంటే ఈనాడు తమ పరిస్థితి ఏమయ్యేదో వాటికి తెలిసివచ్చింది. మనసు లోతుల్లోనుంచి పశ్చాత్తాపం జనించింది.

అవి వెళ్లి కప్ప-ఈగలను క్షమాపణ కోరాయి. ఆపైన అన్నీ కొబ్బరి బండమీద దొరికే ఆహారాన్ని కలిసి తింటూ, అరమరికలు లేకుండా సంతోషంగా జీవించాయి.





"అవునయ్యా! మీరు చెప్పింది బాగుంది. నుదుటి రాతల్ని తలుచుకొని ఏడుస్తూ మొత్తుకుంటుంటే ఏమీ ప్రయోజనం ఉండదు. అందుకని మనం కథలే చెప్పుకుందాం - అయితే ఒక్క షరతు: కథ ఎంత అవాస్తవంగా, ఎంత అసంబద్దంగా అనిపించినా సరే, మనలో ఏ ఒక్కరూ దానిని 'అబద్ధం' అనకూడదు. మనలో ఎవరైనా ఇంకోళ్ల కథను అబద్ధం అంటే, దానికి జరిమానాగా వెయ్యి రూపాయలు అవతలి వాళ్లకు ఇచ్చుకోవాలి" అన్నాడు చౌదరి.

"సరే" ఒప్పుకున్నాడు శెట్టి. "ముందుగా నేనో కథ చెబుతాను - నీకు తెలుసుగా, మా ముత్తాత మా కులంలోనే అందరిలోకీ గొప్పవాడు; అత్యంత ధనవంతుడున్నూ."

"అవును శెట్టిగారూ! అవును, నిజం!" అన్నాడు చౌదరి.

"మా ఈ ముత్తాత ఒకసారి నలభై ఓడలనిండా రత్నాలు వేసుకొని చైనాకు వెళ్లి, అక్కడ రత్నాల వ్యాపారం చేశాడు." అన్నాడు శెట్టి.

"నిజం. నిజం" తలూపాడు చౌదరి.



ఆ సమయంలో శెట్టిగారు అతన్ని సాదరంగా పలకరించాడు నడుస్తూనే - "ఏమయ్యా, చౌదరీ, నువ్వు పట్నంలో మహాజన్ కు వడ్డీ కట్టేందుకు పోతున్నట్లుందే? నీ భూముల్ని దక్కించుకునే మార్గమే లేదంటావా?" అంటూ.

ఆ పేద రైతు అన్నాడు- "అయ్యో శెట్టిగారూ! ఏం చెప్పాలి? నాదంతా ఓ విషాద గాథ. మీకు తెలిసిందే కదా? మా ముత్తాత వంద రూపాయలు అప్పు తీసుకొంటే అదిప్పుడు ఏనుగంత అయ్యింది. నాకున్న కొద్దిపాటి భూమీ అంత సొమ్మునెలా ఇస్తుంది?"

"మరీ ఎక్కువగా ఆలోచించి మనసు పాడుచేసుకోకు. నీ నొసటన ఎలా రాసి ఉంటే అలా జరుగుతుంది. అందుకని, మనం ఆ సంగతులు మరిచిపోయి, కథలు చెప్పుకుని సంతోషిద్దాం. అలా మన ప్రయాణమూ రంజుగా సాగుతుంది. ఏమంటావు?" అన్నాడు శెట్టి.





# ఒక మనిషి మంచితనం

*ఒరియా జానపద కథ*

*సేకరణ, సంకలనం: ఎ.కె.రామానుజన్, ఫోక్ టేల్స్ ఫ్రం ఇండియా*

*తెలుగు అనుసరణ: నారాయణ*

చాలాకాలం క్రితం రామాపురం అనే గ్రామంలో అందరూ బ్రాహ్మణులే ఉండేవారు. వాళ్లంతా చాలా పవిత్రంగా ఉండేవారు. అందరూ అతి సాధారణ జీవితాలు గడుపుతూ, ఉదయమూ,సాయంత్రమూ క్రమం తప్పకుండా సంధ్యావందనం చేసుకుంటూండేవారు. అందరూ వేదాధ్యయయనం చేసేవాళ్లు, తాము చేయవలసిన అన్ని పూజలు, పునస్కారాలు విధివత్ జరుపుతూ, శాస్త్రానుసారంగా జీవించేవాళ్లు. వేదబ్రాహ్మణులందరి మాదిరే వాళ్లందరికీ ఇంటి మధ్యలో అగ్నికుండం ఉండేది. అందులో నిప్పు ఆరకుండా వాళ్లంతా జాగ్రత్త పడేవాళ్లు.

అలాంటి ఒక కుటుంబంలో ఒకరోజు రాత్రి, ఆ ఇంటి చిన్న కోడలికి అర్జంటుగా మూత్రం పోసుకోవాల్సి వచ్చింది. అమావాస్యేమో,

బయటంతా చాలా చీకటిగా ఉంది. పోవాలంటే చాలా భయం వేసింది. చివరికి ఆమె తెగించి, ఇంటి మధ్యలో ఉన్న అగ్నిహోత్రంలో మూత్రం పోసుకొని, చప్పుడు చేయకుండా వెళ్లి పడుకున్నది. తెల్లవారాక లేచి చూస్తే, ఆమె ఇంట్లోవాళ్లకు తమ అగ్నిహోత్రంలో మెరుస్తూ స్వచ్ఛమైన బంగారు కణిక ఒకటి కనపడింది!

ఇంటివాళ్లంతా నిర్ఘాంతపోయారు. ఆ ఇంటి పెద్ద-ముసలివాడూ, జ్ఞానీ అయిన బ్రాహ్మణుడు- ఇంట్లో అందర్నీ నిలబెట్టి, "మీలో ఎవరో ఏదో తప్పు పని చేశారు. లేకపోతే బ్రాహ్మణుల అగ్నిహోత్రంలో ఇలా బంగారు కణిక ఎలా వస్తుంది?" అని అడిగాడు. చాలాసార్లు అడిగిన మీదట, చిన్నకోడలు ధైర్యం చేసి, క్రితం రాత్రి తను చేసిన తప్పును ఒప్పుకున్నది. బ్రాహ్మణుడు ఆమెను గట్టిగా హెచ్చరించి, ఇక ఏనాడూ అలాంటి పని చేయనని ప్రమాణం చేయించాడు. ఇతరులెవరూ ఆమెను అనుసరించరాదని, రాత్రిపూట మూత్రం వచ్చినప్పుడు ఒకరికొకరు తోడుగా వెళ్లమని ఆయన కుటుంబ సభ్యులందరినీ ఆదేశించాడు.

అయితే, ఈ సంగతి ఎలా తెలిసిందో ఏమో- ఊరంతా తెలిసింది. మొదట్లో మెల్లమెల్లగానూ. ఆపైన త్వర త్వరగాను అందరు బ్రాహ్మణుల ఇళ్లల్లోనూ అగ్నిహోత్రాల్లో బంగారు ఇటుకలు, ముద్దలు





# అబద్ధాల పోటీ

*హిందీ జానపద కథ*

*సేకరణ, సంకలనం: ఏ.కే. రామానుజన్, ఫోక్ టేల్స్ ఫ్రం ఇండియా*

*తెలుగీకరణ: నారాయణ*

ఒక గ్రామంలో కిరాణాషాపు నడిపే శెట్టిగారు ఒకాయన, ఒకరోజున పక్కనే ఉన్న పట్టణానికి నడిచిపోతున్నాడు. మధ్యదారిలో ఆయనను ఒక రైతు కలిశాడు. రైతు కూడా పట్టణానికే వెళుతున్నాడు. అక్కడో వడ్డీ వ్యాపారికి తన ముత్తాత తీసుకున్న అప్పు తాలూకు వడ్డీని కట్టిరావటం కోసం అతను పట్నం పోతున్నాడు.

ఆ అప్పును రైతు ముత్తాత, తన ముత్తాత దహన సంస్కారాల నిమిత్తం తీసుకొని ఉన్నాడు. వంద రూపాయల ఆ సొమ్ము, ఈ అర్థ శతాబ్దపు చక్రవడ్డీతో వెయ్యి రూపాయల మొత్తమైంది. ప్రస్తుతం 'తన భూములన్నీ ఆ వ్యాపారి పాలబడకుండా కాపాడుకోవటం ఎలాగ?' అని ఆ రైతు సతమతం అవుతున్నాడు.

ఇంకా ఎక్కువ మూత్రం పోయిస్తుంటే, ఆ ఇళ్లలో అగ్నిహోత్రాలు దాదాపు ఆరిపోసాగాయి.

ఒకనాడు ఒక కుటుంబం ఇంకొకరి ఇంటికి నిప్పంటించింది. దెబ్బతిన్న కుటుంబం ఇంకా ఎక్కువ మంటపెట్టి ప్రతీకారం తీర్చుకున్నారు. ఇక, ఇంటి తర్వాత ఇల్లు కాలిపోయి, చివరికి ఊర్లో బూడిద తప్ప మరేమీ మిగలలేదు.

ప్రక్కఊరికి చేరుకున్న బ్రాహ్మణుడికి ఆ సంగతి తెలిసింది. అతనన్నాడు భార్యతో- "నేను చెప్తే నమ్మలేదు నువ్వు. ఒకరి మంచితనం వాళ్లనే కాదు, వాళ్ల చుట్టుప్రక్కల వాళ్లందర్నీ కాపాడుతుంది!" అని.





వెలిశాయి. వాళ్లలో చాలామంది గొప్ప ధనికులై, పెద్ద పెద్ద ఇళ్లు కట్టుకున్నారు, పట్టు వస్త్రాలు ధరించసాగారు. తమ కూతుళ్లకు వాళ్లు పెద్ద పెద్ద కట్నాలిచ్చి పెళ్లి చేశారు. గ్రామపు స్వరూపమే మారిపోయింది.




కానీ ఒక్క కుటుంబం మాత్రం ఇంకా పేదగానే ఉండిపోయింది. గ్రామానికి చివర్లో ఓ గుడిశలో నివసిస్తూండేది ఆ కుటుంబం.

ఇప్పుడా గ్రామంలో మిగిలిన ఒకే ఒక్క పేదకొంప- వాళ్ల ఇల్లు. ఆ ఇంటామె తన భర్తతో ప్రతిరోజూ పోట్లాడేది: "నువ్వు నన్ను కనీసం ఒక్కసారన్నా అగ్నిహోత్రంలో పొయ్యనివ్వచ్చుగదా" అని ఆమె ప్రాధేయపడింది. "మన యీ దరిద్రం తీరిపోతుంది. మన కడుపులకు ఇంత తిండి దొరుకుతుంది, కట్టుకునేందుకు నాలుగు కొత్త బట్టలు వస్తాయి. ఒక్కసారి చెయ్యనివ్వండి చాలు! ఒక్కసారి మాత్రం! ఒక్క బంగారు దిమ్మ మనకు చాలా కాలం వరకు సరిపోతుంది!" అని పోరేది. అలా ఆమె ఏడ్చింది, సాధించింది, వేధించింది, తనకున్న జిత్తులన్నీ వాడి భర్తను ఒప్పించేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నది.

ఒకరోజున, ఆమె సాధింపు ఇంకొంచెం శృతి మించే సరికి భర్త ఇక భరించలేక పోయాడు. "బ్రాహ్మణులున్న ఈ గ్రామం ముక్కలు చెక్కలవ్వకుండా ఇంకా ఒకటిగానే ఎందుకున్నదో తెలుసా?" అని అరిచాడు.

"ఎందుకు? నువ్వు నన్ను అగ్నిహోత్రంలో పోయనివ్వనందుకేనా? అడ్డమైన ప్రతివాడూ ధనికుడై పోతుంటే నువ్వు మాత్రం మమ్మల్ని ఆకలితో మాడిపొమ్మంటున్నందుకేనా? చెప్పు, అందుకే గదా?!" అని ఎగతాళిగా వెటకరించింది, వేసారిపోయిన ఆ భార్య.





"ఖచ్చితంగా అంతే. మనం ఇలా ఉండి, మన సమాజాన్ని మొత్తాన్నీ కలిపి ఉంచుతున్నాం. వాళ్లంతా చేస్తున్నట్లు మనమూ చేసినా, లేక మనం కూడా ఈ ఊరును విడిచి పెట్టి వెళ్లిపోయినా ఈ గ్రామం ముక్కలు చెక్కలై పోతుంది." అన్నాడు బ్రాహ్మణుడు.

"చేతగాని తన భర్త తప్పించుకునేందుకు చెప్తున్న అబద్ధం ఇది" అనుకున్నది భార్య. "మనం పేదరికంలో ఉండి, ఈ ధనికులందర్నీ కాపాడుతున్నామనా, నువ్వనేది? ఎంత పొగరు, నీకు నిజంగా?! నిన్ను నువ్వు ఏమనుకుంటున్నావో ఏమో?" అన్నదామె.

"సరే, అయితే నామాటల్లో నిజం ఎంతో నీకు నువ్వే చూద్దువు. సామాన్లు సర్దు. మనం వేరే ఊరికి వెళ్లిపోదాం. ఏం జరుగుతుందో చూడు" అన్నాడు భర్త.

వెంటనే వాళ్లు సామాన్లన్నీ సర్దుకొని, సకుటుంబంగా పొరుగూరుకు తరలి వెళ్లారు.

ఒక వారంలోగా బ్రాహ్మణుల మధ్య తగవులు మొదలయ్యాయి. ప్రతివాడూ ఇంకొకడిని తిట్టడం మొదలుపెట్టాడు- తన భూముల్నీ, నేలనీ కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని. వాళ్లలోని దురాశాపరులు తమ భార్యల్నీ, కూతుళ్లనీ, కోడళ్లనీ ప్రేరేపించి అగ్నిహోత్రాలలో ఇంకా